క్లుప్తంగా

జిరాక్స్ సెంటర్ ప్రారంభం

ఖమ్మం సహకారనగర్: కలెక్టరేట్‌లో స్త్రీ శక్తి కమ్యూనికేషన్స్ పేరిట జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్ ఏర్పాటుచేశారు. ఈ సెంటర్‌ను కలెక్టర్ గౌతమ్ శుక్రవారం ప్రారంభించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఏఓ అరుణతో పాటు నిర్వాహకులు ప్రతాపనేని అశ్విని, రాంకుమార్ పాల్గొన్నారు.

వనజీవిని పరామర్శించిన కిషన్‌రెడ్డి



రామయ్యను పరామర్శిస్తున్న కిషన్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి శుక్రవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీని నాయుడుపేట వరకు నిర్వహించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కుమారుడు ఇటీవల మృతి చెందగా రెడ్డిపల్లిలోని రామయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బంగారు శ్రుతి, నకిరికంటి వీరభద్రం, డి.వాస్తవరావు, కె. శ్రీధర్‌రెడ్డి, రవి, ప్రదీప్ పాల్గొన్నారు.

డేర్‌లో ముగిసిన జాబ్‌మేళా

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో గల డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో 30 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎన్ఎస్‌డీసీ అండ్ స్కిల్ ఇండియా వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి కిరణ్ తెలిపారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.లాలూ, ప్రవీణ్,రవిచంద్ర,హెచ్‌ఆర్ కిరణ్ పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో 'సద్భావనా దివస్'

ఖమ్మం సహకారనగర్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యాన పువ్వాడనగర్ జాగృతి యూత్ అసోసియేషన్ బాధ్యులు సద్భావనా దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుష్మ స్వరాజ్ అనే విద్యార్థిని పాడిన దేశభక్తి గేయానికి నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్, ప్రోగ్రామ్ అధికారి కమర్తపు భానుచందర్ నగదు బహుమతి అందించారు. డీవైఓ అన్వేష్ చింతల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ రామకుమారస్వామి, మర్జియానా పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలోని రెండో ఏఎన్‌ఎంలతో పాటు ఈసీ, అర్బన్, ఆర్‌కే, ఎస్‌కే, 104 అందరిని ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అన్నదానం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లేపల్లి మదర్ థెరిస్సా మానసిక దివ్యాంగుల కేంద్రంలో కాకర్ల మల్లికార్జునరావు ఆర్థిక సాయంతో ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన శుక్రవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, సెక్రటరీ వేముల హనుమంతరావు, ట్రెజరర్ గడిపూడి జనార్దన్‌రావు, క్లబ్ సభ్యులు డాక్టర్ ఓ.సత్యనారాయణరెడ్డి, కాకర్ల మల్లిఖార్జునరావు, దుర్గా నాగేశ్వరరావు, సోమశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	50	బచ్చలికూర	2
వంకాయ	40		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	64		20
కాకర	56	చుక్కకూర	3
సోర	18		20
బీర	40	తోటకూర	2
దొండ	30		10
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	40		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	30		10
క్యాలీఫ్లవర్	36	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		20
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

ఎన్నికలకు కసరత్తు..!



చెన్నారంలో ఓటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు (ఫైల్)

ఎన్నికల్లో విధుల నిర్వహణకు వ్యక్తిగత వివరాలు ఇవ్వాల్సిందే..

- పూర్తి సమాచారం సేకరిస్తున్న అధికారులు
- 45 అంశాలతో కూడిన ప్రత్యేక ఫార్మాట్‌లో వివరాల సేకరణ
- విద్యాశాఖలోనే 5,500 మంది వివరాలపై ఆరా

నేలకొండపల్లి: రానున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఉద్యోగ ఉపాధ్యాయుల వివరాలను సేకరించే ప్రక్రియ ఖమ్మం జిల్లాలో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత నోడల్ అధికారులు ఇప్పటికే అన్ని శాఖల ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆయా శాఖల అధికారులు సమాచారం సేకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. శాసనసభ ఎన్నికలు ఈఏడు డిసెంబర్ లోగా నిర్వహించాలని ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. ప్రతీ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా వివరాల సేకరణ కొనసాగించారు. పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపుతో పాటు వారి నియోజకవర్గాల వివరాలను సేకరిస్తున్నారు.

పకడ్బందీగా ప్రక్రియ..

ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి పోలింగ్ సిబ్బంది అత్యంత కీలకం. వీరి వివరాల సేకరణ దాదాపుగా పూర్తి కావొచ్చినట్లు తెలుస్తుంది. ఈ ప్రక్రియలో విద్యాశాఖ నుంచి దాదాపు 5,500 మందిని ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచటానికి ఈవీఎంలు, వీవీప్యాట్లు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు. గ్రామాల వారీగా ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. మార్పులు, చేర్పులు చేసుకునేందుకు మారోమారు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.

వివరాలు సేకరిస్తున్నాం..



జిల్లాలో ఉపాధ్యాయులు, సిబ్బంది కలిపి మొత్తం 5,500 మందిని ఎంపిక చేసి సమాచారం సేకరిస్తున్నాం. ఎన్నికల్లో సిబ్బంది నియామకం కోసం కలెక్టర్‌కు నివేదికను అందించనున్నాం. మొత్తం 45 అంశాల్లో సమాచారం సేకరించాం. ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రక్రియ కొనసాగుతోంది.

– సోమశేఖరశర్మ, జిల్లా విద్యాశాఖాధికారి

ప్రత్యేక ఫార్మాట్‌లో సమాచారం..

జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను 45 అంశాలతో కూడిన ప్రత్యేక ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు తనకు సంబంధించిన ఉద్యోగి బేసిక్ పే, స్కేల్ పే, ఏ నియోజకవర్గంలో పని చేస్తున్నారు, నివాసమున్న, సొంత నియోజకవర్గం తదితర వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఉద్యోగి ట్రెజరీలో జీతం తీసుకునే ఐడీ నంబర్, ఓటరు ఐడీ, ఈ మెయిల్, బంధుత్వం, దివ్యాంగులా కాదా, గత ఎన్నికల్లో ఎక్కడెక్కడ పని చేశారు, నేర చరిత్ర ఉందా లేదా, బ్యాంక్ ఖాతా వివరాలు వంటి వ్యక్తిగత సమాచారం సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో జరిగిన ఏ ఎన్నికల్లోనూ ఈ స్థాయిలో వ్యక్తిగత వివరాలు సేకరించలేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

'నిబంధనలు విస్మరిస్తున్న ఎంపీడీఓ'



మాట్లాడుతున్న బొందయ్య

నేలకొండపల్లి: బీసీ బంధు లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీఓ జమలారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీ బంధు లబ్ధిదారుల జాబితా ఇవ్వాలని కోరినా స్పందించడం లేదని తెలిపారు. ఎంపీడీఓ తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు రాయపూడి నవీన్, దొనకొండ రామకృష్ణ, జ్యోతి, నాయకులు ఈవూరి శ్రీనివాసరెడ్డి, దోసపాటి శేఖర్, తోళ్ల బుచ్చాలు, జంగం లక్ష్మీనారాయణ, మాగం సైదులు, లక్కం ఏడుకొండలు, చీనా, గోపి ఉపేందర్, రామకృష్ణ, మైసయ్య, బ్రహ్మం, రుషికేష్, మేళ్లచెరువు నాగేశ్వరరావు, మారుతి కోటి పాల్గొన్నారు. అలాగే, బీసీ బంధు లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర విచారణ నిర్వహించాలని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు కూడా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ బంధు కేవలం బీఆర్ఎస్ వారికే కాకుండా అర్హులకు అందేలా చూడాలన్నారు. ఇంకా నిరుపేదలు, అర్హత కలిగిన వారికి గృహలక్ష్మి మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలపై తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కొత్త రేషన్ కార్డులు అందించాలని, గృహలక్ష్మి పథకానికి గడువు పెంచి దరఖాస్తులు తీసుకోవాలని, సాదాబైనామాకు దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, దళితబంధు పథకాన్ని అన్ని గ్రామాల్లో అమలు చేయాలని, కొత్త పెన్షన్లు, బీసీ, మైనార్టీ, క్రిష్టియన్లకు ఇవ్వాలని కోరారు. భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి శ్రీను, నాయకులు నర్సయ్య, వీరన్న, వెంకటేష్, తుల్లూరి నాగేశ్వరరావు, సురేష్, మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీలో ఇద్దరికి పురస్కారాలు



అవార్డు అందుకుంటున్న సంపత్‌కుమార్



అవార్డు అందుకుంటున్న నర్సింహారావు

ఖమ్మంఅర్బన్/ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మంకు చెందిన ఫొటోగ్రాఫర్ చావా సంపత్‌కుమార్, వేముల నర్సింహారావులు జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన ఇటీవల పోటీలు నిర్వహించగా వారు సత్తా చాటారు. ఈమేరకు విజయవాడలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన నేషనల్ మెడికల్ కమిషన్ డైరెక్టర్ జే.వీ.రావు, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కె.హేమచంద్రారెడ్డి, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు తదితరుల చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు. కాగా, సంపత్‌ను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఖమ్మంలో అభినందించారు.

కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలి



నిరసన వ్యక్తం చేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ పెన్షన్ కనీసం రూ.9 వేలకు పెంచాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.గోపీచంద్, కల్యాణం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సమస్యల డిమాండ్ల సాధనకై శుక్రవారం పీఎఫ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాక వారు మాట్లాడారు. తమకు ఆసరా పింఛన్, ఇతర సంక్షేమ పథకాలు కల్పించాలని కోరుతూ.. కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరావు, టీఎస్‌రావు, రామారావు, శ్రీరాములు, నారాయణ, మాధవరావు, రవికుమార్, శివనారాయణ, మధుసూదన్‌రావు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ మృతికి నివాళి



సక్రునాయక్ (ఫైల్)

రఘునాథపాలెం: మండలంలోని సూర్యాతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అంగోత్ సక్రు నాయక్(61) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతుండగా ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సక్రు ఈ ప్రాంతంలో వివిధ రకాల కూరగాయలు పండిస్తూ అభ్యుదయ రైతుగా గుర్తింపు సాధించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంకతో పాటు అజ్మీరా వీరూనాయక్, రవికిరణ్, మాధంశెట్టి హరిప్రసాద్, జాటోత్ సూర్య, తుంబూరి దయాకర్‌రెడ్డి, వాంకుడోత్ దీపక్ తదితరులు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: మండలంలోని ఆరెగూడెంకు చెందిన యువకుడు ఆర్. వీరబాబు(24) పురుగుల మందు తాగి ఆత్మహత్యత్యాయత్నానికి పాల్పడ్డాడు. శుక్రవారం ఆయన పొలం వద్ద పురుగుల మందు తాగగా స్థానికులు గుర్తించి ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఆయన ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియలేదు.

సమస్యలు పరిష్కరించాలి

కూసుమంచి: మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కూసుమంచిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యాన వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు తుశాకుల లింగయ్య మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన వర్కర్‌లకు ఏడాదిగా బిల్లులు, ఐదు నెలలుగా వేతనాలు రావడం లేదని, వారికి ఉద్యోగ భద్రతతో పాటు నెలకు రూ.26 వేల కనీస వేతనం, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు పద్మ, సరస్వతీ, రమణ, గురవమ్మ, అన్నపూర్ణ, లక్ష్మి, భారతమ్మ, ఖాసీంబీ, వెంకటమ్మ, కృష్ణకుమారి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలేరును అభివృద్ధి పథంలో నిలుపుదాం



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కూసుమంచి/నేలకొండపల్లి: పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుదామని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, పశువుల ఆస్పత్రి భవనాలతో పాటు పీఏసీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాలను ఎమ్మెల్యే ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలోని ఆంజనేయ స్వామి, సాయిబాబా ఆలయాల నిర్మాణానికి రూ.6 లక్షలు, ధ్యాన మందిరానికి మరో రూ.2 లక్షలను విరాళంగా అందించారు. అదేవిధంగా నేలకొండపల్లి మండలంలోని తిరుమలాపురంలో చర్చి అభివృద్ధి రూ.1.50 లక్షలు, నేలకొండపల్లి మండల కేంద్రంలో ఆర్‌సీఎం చర్చికి రూ.లక్ష విరాళంగా అందించారు. నేలకొండపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ టీస్టాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, సర్పంచ్ నలబోలు మాధవి, ఎంపీటీపీ వెంకటనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మాకమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, జక్కేపల్లి సొసైటీ చైర్మన్ నలబోలు చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

గుంత చుట్టూ బారికేడ్లు



గుంత వద్ద ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని అగ్రహారం ప్రాంతంలో మధ్యలో నిలిచిపోయిన ఆర్‌యూబీ పనులకు సంబంధించి శుక్రవారం రక్షణ చర్యలు చేపట్టారు. ఆర్‌యూబీ పనుల కోసం తవ్విన గుంత ప్రమాదకరంగా ఉందని 'ఆర్‌యూబీ పనులు అంతేనా' శీర్షికతో శుక్రవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గుంత చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. గుంతలోని మురుగునీరు ట్రాక్టర్లు, మోటార్ల ద్వారా తొలగించారు. పనుల ప్రారంభంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు.

108 చీరలతో వాసవీ మాతకు అలంకరణ



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గుట్టలబజార్‌లో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో నిజ శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా వాసవీ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి 108 చీరలతో అలంకరించి పూజలు చేశారు. దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, కార్యదర్శి దేవత అనిల్‌కుమార్, కోశాధికారి హేమ సుందర్‌రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రహదారి తవ్వకం

నేలకొండపల్లి: మండలంలోని నాచేపల్లి గ్రామంలో ఆర్‌అండ్‌బీ రహదారి వెంట అక్రమంగా తవ్వకాలు చేపట్టడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు పనులు నిలిపివేశారు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీతో రోడ్డును తవ్వుతుండడంతో ఆర్‌అండ్‌బీ జేఈ దేవేందర్ ఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలను అడ్డుకున్నారు. కాగా శనివారం నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌లో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయనున్నట్లు జేఈ తెలిపారు.

చతుర్మాస దీక్షలు ప్రారంభం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని కాల్వొడ్డు ఎంబీ గార్డెన్ వద్ద ఉన్న శివాలయంలో శ్రావణ మాసం నుంచి కార్తీక మాసం వరకు ప్రతి సోమవారం, శుక్రవారాల్లో నిర్వహించే చతుర్మాస దీక్షలను శుక్రవారం ప్రారంభించారు. నిజ శ్రావణ మాసం తొలి శుక్రవాసం సందర్భంగా ఆలయంలోని దేవత శ్రీ చక్రపీఠం వద్ద మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి సతీమణి ఉమాదేవి బోనాలను సమర్పించారు. గత ఏడాది అమ్మవారికి కట్టించిన 25 చీరలను సత్తెనపల్లి రమాదేవి భక్తులకు పంపిణీ చేశారు. దుర్గా విరించి ఆస్పత్రి ఆధ్వర్యాన ఉచిత వైద్య పరీక్షలు చేశారు. పాల్వంచ రామారావు, నిర్వాహకులు రమాదేవి, మణికంత, శ్వేత, రాజమ్మ, కమలమ్మ, అయోధ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బచ్చోడును మండల కేంద్రం చేయాలి



మోటార్ సైకిళ్లతో ప్రచారం నిర్వహిస్తున్న కమిటీ బాధ్యులు

తిరుమలాయపాలెం: బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల సాధన కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. బచ్చోడుకు సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు సెంటర్‌గా ఉండి మండల కేంద్రంగా అనుకూలంగా ఉంటుందని మండల కేంద్రం ప్రాముఖ్యతను వివరిస్తూ ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటీ నాయకుడు హన్మంతరావు, సభ్యులు రామయ్య, ఆమంచి దయాకర్, శ్రీనివాసరావు, ఉపేందర్, వెంకటరమణ, మల్లికార్జున్, బింగి రమేష్, సనాతనాచారి,సురేష్,వెంకట్రావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంఅర్బన్/నేలకొండపల్లి/ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈలు తెలిపారు. ఖమ్మం నగరంలోని ఖానాపురం పారిశ్రామిక ప్రాంతంలోని సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పారిశ్రామిక ప్రాంతం, జయనగర్ కాలనీ, బల్లేపల్లి, బాలపేట, బాలపేటతండా, పాండురంగాపురం, అమరావతీనగర్, విద్యానగర్, కైకొండాయిగూడెం, గణేష్‌టౌన్‌షిప్, ప్రశాంతినగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని బల్లేపల్లి విద్యుత్ సెక్షన్ ఏఈ భాస్కర్ పేర్కొన్నారు. అలాగే నగరంలోని మమతరోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు మమతరోడ్డు, గొల్లగూడెం రోడ్డు, మధురానగర్, వరదయ్యనగర్, మమత ఆస్పత్రి ఏరియా, తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ ఆశోక్ తెలిపారు. నేలకొండపల్లి మండలంలోని కొత్తకొత్తూరు, బుద్ధారం, నేలకొండపల్లి పరిధిలోని ఫీడర్లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, తిరుమలాపురం, బోదులబండ, రామచంద్రాపురం, ఆరెగూడెం, ఆచార్లగూడెం, అనంతనగర్, కోరట్లగూడెం, పైనంపల్లి, అనాసాగారం తదితర గ్రామాల్లో కరెంట్ కోత ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ కె.రామారావు చెప్పారు. అంతేకాక ఖమ్మం నగరంలోని వన్‌టౌన్ ప్రాంతం గాంధీచౌక్ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మార్వో ఆఫీస్ రోడ్, సుందర్ మ్యాక్స్ ,సాయిరాం థియేటర్ రోడ్లు, మోతీనగర్, బొక్కలగడ్డ, పంపింగ్‌వెల్ రోడ్, ఫిల్టర్ బెడ్ ఏరియా, ఆటో స్టాండ్, పెద్దమ్మ తల్లి గుడి, గాంధీచౌక్, పీఎస్‌ఆర్ రోడ్, కన్యకా పరమేశ్వరీ దేవాలయం రోడ్, జహీర్ పుర తండా, వెంకటలక్ష్మి టాకీస్ రోడ్, గాంధీనగర్, సుందరయ్యనగర్, పత్తి మార్కెట్ ఏరియా, జహీర్‌పుర, బోసుబొమ్మ సెంటర్, మంచికంటినగర్ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మౌళిక తెలిపారు. అలాగే నగరంలోని ఇల్లెందు క్రాస్ రోడ్ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బైపాస్ రోడ్, వేణుగోపాల్‌నగర్, విజయ్‌నగర్ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, వీడీవోస్ కాలనీ, కవిరాజ్‌నగర్, గట్టయ్యసెంటర్, ప్రశాంతినగర్, వైరారోడ్, జెడ్పీసెంటర్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని టౌన్-3 ఆపరేషన్స్ ఏఈ బి తావుర్యా పేర్కొన్నారు. అలాగే రాపర్తినగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రాపర్తినగర్-2, బీసీ కాలనీ, టీఎన్జీవోస్ కాలనీ, రమణగుట్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-2 ఆపరేషన్స్ ఏఈ నాగేశ్వరరావు అన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈలు కోరారు.


ఆర్థిక సాయం

ఖమ్మం మామిళ్లగూడెం: అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గేటు కారేపల్లి గ్రామానికి చెందిన కనకపుడి నాగయ్యకు కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ వేద సంహిత ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం ట్రస్టు చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుపెల్లి శ్రీను, కనకపుడి వీరస్వామి, నరేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న

బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండలాల్లో శుక్రవారం పలు సంఘాల ఆధ్వర్యాన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. బహుజనుల కోసం సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

–సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: లకారం ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితరులు



ఖమ్మం మామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం బాధ్యులు



నేలకొండపల్లి: నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు